**ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం:21**

# దైవ విధానములోని మార్పు

## (Change of Dispensation)

లూకా 19:42-44

ప్రభువు నిన్ను దర్శించిన కాలము నీవు ఎరుగకుంటివి గనుక, నీలో రాతిమీద రాయి నిలిచియుందని దినములు వచ్చునని చెప్పెను".

లూకా 5: 36-38, ఎట్లనగా ఎవడును పాతబట్టకు క్రొత్త బట్ట మాసికవేయడు, వేసినయెడల క్రొత్తది దానిని చింపివేయును, అదియును గాక క్రొత్తదానిలోనుండి తీసిన ముక్క పాతదానితో కలియదు. ఎవడును పాత తిత్తులలో క్రొత్త ద్రాక్షరసము పోయడు, పోసిన యెడల క్రొత్త ద్రాక్షరసము తిత్తులను పిగుల్చును, రసము కారిపోవును, తిత్తులును పాడగును. అయితే క్రొత్త ద్రాక్షరసము క్రొత్త తిత్తులలో పోయవలెను.

దీనిని గూర్చి దేవుని ప్రవక్త ఏమి చెప్పియున్నాడో విందాము.

ఇప్పుడు ఏమి జరిగియున్నదో గమనించండి. ఏదేను తోటలో అది దేవుని యొక్క నిష్కపటమై క్రమము, మరియు అది దైవ విధానములో ఒకటి. మొదటి దైవవిధానము నిష్కపటమైనది. ప్రజలకు పాపమనగా ఏమటో తెలియదు. పాపమును గూర్చి వారికి ఏమియు తెలియదు. ఆదాము మరియు అవ్వలు ఇద్దరూ దిగంబరముగాయున్నారు, అయితే వారి ముఖము మీదున్న ఆత్మ సంబంధమైన ముసుకునుబట్టి వారు వారి దిగంబరత్వము నుండి దాయబడ్డారు. వారు దిగంబరులైయున్నారని వారికి ఎన్నడూ తెలియదు, కారణము వారు దాయబడియున్నారు (ఆది 1:21-25). ఏలయనగా దేవుని మునుగే వారి మనసులలోయున్నది, ఆకారణముచేత వారికి తప్పు అనగా ఏమిటో, రైటు అనగా ఏమిటో వారికి తెలియదు. వారిద్దరూ అక్కడ నిలబడియున్నారు. వారు దిగంబరులని వారికి ఇంకా జ్ఞానము వచ్చియుండలేదని అది చూపినది. ఆజంట దిగంబరులుగాయున్నారు, కాని వారికి అది తెలియదు.

ఆదాము యొక్క దైవ విధానమునుండి, నోవహు యొక్క దైవ విధానము వరకు, దైవవిధానములోని మార్పును మనము ప్రారంభిద్దాము (ఆది 6:1-3). ఇప్పుడు గుర్తుంచుకోండి, యేసు అన్నాడు, "నోవహు దినములలో జరుగునట్లు మనుష్య కుమారుని దినములలోను జరుగును" (లూకా 17: 26-27).

అయితే నోవహుకు తన దినమున తన దైవ విధానములో అది చాలా కష్టముగాయున్నది, కారణము ప్రజలు అలాంటి విషయమును ఎన్నడూ వినియుండలేదు, కాని అది అట్లాగే వచ్చినది, తరువాత రంగము మీద మనము కనుగొంటాము. నోవహు విడుదల తరువాత, భూమి తిరిగి ఎదుగుట ప్రారంభించినది. మరియు ఊపిరిగల ప్రతిదీ చనిపోయినది. తరువాత మరొక కాలము వచ్చుట మనము చూస్తాము. అప్పుడు దేవుడు తన ప్రజలను ఐగుప్తులోనుండి తెచ్చుచున్నాడు. మోషే అప్పుడు ధర్మశాస్త్రముతో వచ్చియున్నాడు. ప్రజలు దానిని గ్రహించుటకు చాలా కష్టముగాయుండెను. అయితే ఒక దైవవిధానము ధర్మశాస్త్రములోనికి మారుచున్నది. ఇప్పుడు ధర్మశాస్త్రము వచ్చినతరువాత మోషే ప్రయత్నించుచున్నాడు. అది ఒక బడిచెప్పే ఉపాధ్యాయుడై యున్నాడు. ప్రజలు తాము కోరుకున్నట్లుగా జీవించేవారు, కాబట్టి ఉపాద్యాయుడు, బైబిలు చెప్పియున్నది. ప్రజలు తాము కోరుకున్నట్లుగా జీవించేవారు, కాబట్టి ఉ పాధ్యాయుడు, బైబిలు చెప్పియున్నది, అది తప్పు అని ప్రజలు గుర్తించునట్లు తెచ్చియున్నది. కాబట్టి ఆయన వారికి ఏ ఆజ్ఞలను ఇచ్చెను (రోమా 7:7-13). అది ఎంతో మార్పుయైయున్నది. ప్రజలు దానిని స్వీకరించుటకు ఇష్టములేదు. మంచిది.

మోషే తరువాత యోహాను వచ్చాడు. మరియు యోహాను తరువాత, దైవవిధానము వచ్చినది. అతడు యేసును పరిచయు చేశాడు. యేసు మనకు కృపను తెచ్చుటకు ప్రయత్నించినపుడు అది ఆత్మలోయున్న దేవుడు, ఆత్మయొక్క వరుసలో, తన ప్రేమను ప్రత్యక్షపరిచాడు. దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను మరియు తన అద్వితీయ కుమారుని మనకు ఇచ్చెను. (యోహాను 3:16). యేసు ధర్మశాస్త్రమునకు ఎంతో భిన్నముగా మరియు వ్యతిరేఖముగాయున్నాడు. కాని అది మరొక దైవ విధానమైయున్నది. మరొక కాలము.

యేసు క్రీస్తుతో దైవ విధానములు మారినవి. ధర్మ శాస్త్రమునుండి కృపలోనికి దానిలోనికి క్రియలునుండి కృపలోనికి, నీవు చేయు దానిలోనుండి, దేవుడు నీకు ఏమిచేశాడో నీయోగ్యతల మీదనుండి ఆయన యోగ్యతలలోనికి అది మారియున్నది.

మరియు యేసు వెళ్ళిపోయిన తరువాత, ఆయన పరిశుద్ధాత్మ యొక్కదైవ విధానమును గూర్చి ఆయన మాట్లాడియున్నాడు (యోహాను 14:16-20), లోపల యున్న జీవము, ఆయన పునరుద్ధానము యొక్క సాక్ష్యమైయున్నది.

ఒక దైవ విధానము పాత దైవ విధానము నుండి మారుతున్నప్పుడు, ఈదినము వర్తమానమునకు, అది ఎల్లప్పుడు ఒక సత్యముగా మరియు ఒక పోరాటముగా యున్నది. అది ప్రజలతో ఎల్లప్పుడు ఒక పోరాటమైయున్నది. అది, ఎల్లప్పుడు లేఖనానుసారముగా యున్నప్పటికి, అయితే దేవుడు వారికి ఒక దైవ విధానమును ఒక సమయములో ఇచ్చి, దానిద్వారా జీవించమని చెప్పినపుడు, లేక ఏదో వారిని చేయమని చెప్పినపుడు... ఆదైవ విధానము ఇవ్వబడిన వెంటనే, భూమి మీద యున్న మనుషులు దానికి భిన్నముగా

పనిచేయుట మనము కనుగొంటాము. మరియు దాని నుండి ఒక మానవ కల్పితమైన వ్యవహారమును తయారుచేస్తారు.

నోవహు దినములో ఖచ్చితముగా అదే జరిగియున్నది. అదే లోతు కాలములో జరిగియున్నది. మిగిలిన దినములలో మోషే దినములలో జరిగినది అదే. యేసు క్రీస్తు కాలములో జరిగినది అదే. కారణము వారు వర్తమానమును త్రోసివేసి నశించిపోయిరి. కాని. వర్తమానమును నమ్మినవారు రక్షించబడిరి.

ఇప్పుడు తరువాత సంఘము యొక్క దైవవిధానము లోనికి వచ్చియున్నది. నోవహు కాలములో, జల ప్రళయమునకు ముందు మనము జీవించియున్నాము. తరువాత మనము ధర్మశాస్త్రము యొక్క దైవవిధానములోనికి వచ్చియున్నాము. తరువాత కృపయొక్క దైవ బివిధానములోనికి వచ్చియున్నాము. సంఘము ఇప్పుడు సంఘము యొక్క దైవ విధానము అంతమగుచున్నది. మన అందరికి అది తెలుసు.

ఇప్పుడు దేవుడు ఆరీతిగా– ఆదైవ విధానములో చేసియున్నట్లైతే, ఆమిగిలిన రెండు దైవ విధానములలో, ఆయన అదే రీతిగా మిగిలియున్నవాడై, ప్రస్తుతము ఈదైవ విధానములో కూడా ఆరీతిగానే చేయును, కారణము ఆయన దానిని చేస్తానని చెప్పియున్నాడు. వాక్యము ద్వారా కొన్ని నిమిషములలో నేను మీకు దానిని ఋజువు చేస్తాను. ఆయన దానిని చేస్తానని చెప్పియున్నాడు. ఇప్పుడు ఆయన తన ప్రణాళికను మార్చలేదు. ఆయన దానిని చేస్తానని చెప్పియున్నాడు. ఆదైవ విధానములలో ఆయన ఏమిచేశాదో గమనించండి.

ఇప్పుడు మనము సంఘము యొక్క దైవ విధానము యొక్క అంత్యకాలమునకు వచ్చియున్నాము. ఈరాత్రి దానినే నేను చదువుతాను. “అస్తమయ కాలమున వెలుతురు కలుగును” (జకర్యా 14:7)..

మనకు ఎంతో భయంకరమై సమయమున్నది. అయితే వెలుగు వచ్చును. అదే కుమారుడు, అప్పుడు వచ్చి దైవ విధానమును మార్చినట్లుగా, ఆయన మరలా వచ్చును. (లూకా 17:30), అది భూమి నుండి మహిమకు ఉండబోవుచున్నది (1 థెస్స 4:13–17), మనము దానిలోనికి వెళదాము. ఒకసారి అది లోనికి వెళ్ళినది. మరొకసారి అది బయటకు వచ్చినది, మరియు ఈసారి మనము పైకి వెళ్ళుచున్నాము. చూశారా? మంచిది. లోనికి, బయటకు, పైకి. మనము అంత్యకాలమునకు వచ్చుచున్నాము. మనము అంతమునకు వచ్చుటయే కాదు. మనము వచ్చియేయున్నాము. మనము అంత్యకాములో యున్నాము.

మీరు దైవ విధానములను నమ్ముచున్నారా? బైబిలు ఆరీతిగా చెప్పియున్నది. “కాలము సంపూర్ణమైనప్పుడు జరుగవలసిన యేర్పాటును బట్టి”. (ఎఫెసీ 1:10). కాలము యొక్క సంపూర్ణత అనగా ఏమిటి? అక్కడ ఒక యుగమున్నది, అది మోషే ధర్మశాస్త్ర యుగము, అక్కడ బాప్తిస్మమిచ్చు యోహాను యొక్కయుగమున్నది. క్రీస్తు యొక్క యుగమున్నది.

సంఘ సంస్థల యొక్క యుగమున్నది. పరిశుద్ధాత్మ క్రుమ్మరించబడిన యుగమున్నది. ఇప్పుడు దత్తతయుగమున్నది. లోకము ఎందుకొరకు ఎదురుచుచున్నది, మూల్గుచున్నది. కాలము సంపూర్ణమైనపుడు, కాలము సంపూర్ణమై జరుగవలసిన యేర్పాటు వచ్చినపుడు"...

కాలము సంపూర్ణమగుట అనగా ఏమిటి? చనిపోయినవాడు అప్పుడు లేవటం, రోగములు ఆగిపోవటం భూమి మూల్గుట ఆగిపోవటం. "కాలము పరిపూర్ణమైనపుడు జరుగవలసిన యేర్పాటు... దీనిని గమనించండి. కాలము సంపూర్ణమైనపుడు జరుగవలసిన యేర్పాటును బట్టి... ఆయన పరలోకములో ఉన్నవేగాని, భూమిమీద ఉన్నవేగాని, సమస్తమును క్రీస్తునందు ఏకముగా సమకూర్చ బడవలెనని తనలోతాను నిర్ణయించుకొనెను.

అయితే ఈయుగాంతములలో సమస్తమును ఏకముగా సమకూర్చబడుట వచ్చినపుడు ఆయుగములలో అది దేవుని కుమారుల యొక్క ప్రత్యక్షత కొరకు అది ఎదురుచూచుచున్నది క్రీస్తులోనికి వారందరినిఆయన ఏకముగా సమకూర్చును. క్రీస్తు అనగా ఏమిటి? ఆయనలోనికి మనము ఎలా వెళ్ళగలము? 1వ కొరింధీ. 12:13, "ఒకే ఆత్మద్వారా మన మందరము ఒకే శరీరములోనికి బాప్తిస్మము పొందియున్నాము, అది క్రీస్తు శరీరమైయున్నది, మరియు ప్రతి వరమునకు మరియు ఆయన కలిగియున్న ప్రతిదానికి మనము వారసులమైయున్నాము". అది నిజమేనా? మరియు సృష్టి అంతయు మూల్గుచున్నది, కేకలు వేయుచున్నది. క్రీస్తు మరియు ఆయన సంఘము యొక్క ఐక్యమై ప్రత్యక్షపర్చబడుట కొరకు ఎదురుచుచున్నది (రోమా 8:19-23).

ఖచ్చితముగా మోషే చేసినది అదియే. ఖచ్చితముగా యేసు చేసినది అదయే. అంత్యకాములోని యుగము వరకు, బైబిలుగుండా చివరి వరకు ఖచ్చితముగా ప్రతి వర్తమానికుడు చేసినది అదియే. వారు వర్తమానము తిరిగి పునరుద్ధరించిరి. అయితే ప్రజలు సంఘశాఖల ద్వారా వారి దినములలో అంతా సందేహించినారు.

కాని, మీకు తెలుసా, నోవహు దినములలో.. యేసు అన్నాడు. "నోవహు దినములలో జరిగినట్లు"..(మత్తయి 24:37-39). మీకు తెలుసా, దేవునిచేత నిర్మించబడకపోయినను, ప్రజలు ఆ దినములలో బహుశ పడవలను నిర్మించియుంటారు. కాని అవి తేలవలసిన సమయమునకు అవి తేలలేదు. కాబట్టి లేఖనములతో దేవుడు నిర్మించిన వర్తమానమును నేను ఇష్టపడతాను. ఒక లేఖనానుసారమైన వర్తమానము. అక్కడ ప్రతిదానితో తిన్నగా లేఖనమున్నది, అప్పుడు అది "యెహోవా ఈలాగు శెలవిచ్చుచున్నాడు, యైయున్నది. మరియు అది నిలబడవలసియున్నది, కారణము ఇప్పుడు ప్రశ్నలో యున్నది నామాట కాదు, కాని అది ఆయన మాట ప్రశ్నలో యున్నది. లేఖనములలో నుండి దానిన తెండి.

మరియు ఇప్పుడు మనము యుగములో మార్పుచెందియున్నాము. ఇప్పుడు మనము మారుచున్నాము. ప్రతిమార్పు ఒక కట్టడమువలెయున్నది. నీవు మలుపుదగ్గరకు వచ్చియున్నావు. నీవ ఆ వంపును త్రిప్పువలసియున్నది. అది వింతగాయున్నది. ప్రతి ఒక్కరూ తిన్నగా పైకివెళ్ళి క్రిందికి దిగుచున్నారు. ఒక పెద్ద గోడ నీకు యున్నది. కాని ఇక్కడ ఒక కట్టడమును మనము కట్టుచున్నాము. మరియు మనముశలుపుల యొద్దకు వచ్చుచున్నాము, నీవు ఆమలుపులను తిరగవలసియున్నది. "అమార్పులు దగ్గరే ఇబ్బంది వస్తుంది. అక్కడే.. ఆ మలుపు మీద కష్టముగా వుంటుంది. ఆ మలుపు మీద కష్టముగా వుంటుంది. ఆమలుపు తిరుగుట మరియు దానిని తిన్నగా చేయుట కష్టము". మనము ఒక మలుపు యొద్ద యున్నాము.

గమనించండి (ప్రజలు) లూథరు యొక్క మెరుపులో జీవించుచున్నారు. వెస్లీ యొక్క మెరుపులో జీవించుచున్నారు, అపూర్వ కాలపు మెరుపులలో జీవించుచున్నారు, కారణము చేతనే వారు నిజమైన వెలుగును చూడలేకపోవుచున్నారు. వారు కొన్ని నిమిషములు ఆగి, బైబిలు తీసుకొని దానిని చదివినట్లైతే, ఈఘడియకు వాగ్దానము చేసిన వెలుగు ఇదేనని వారు చూడగలరు.

ఇప్పుడు ఒక నిమిషములో వీటిలో కొన్నిటిని తీసుకొనబోవుచున్నాము. ఆయన మలాకీ 4:5-6 లో ఈకార్యములు జరుగునని వాగ్దానము చేసియున్నాడు. అవి జరుగునని లేఖనములన్నిటి గుండా ఆయన వాగ్దానము చేసియున్నాడు. చూశారా?

ఇశ్రాయేలు కూడా గమనించండి? మన మాదిరి, ప్రయాణములో (చూశారా. వారి వెలుగైన జీవమును అనగా మన్నాను తినుచున్నారు. అది వారికి బలమును ఇచ్చినది, జీవము. అది నిజమేనా? నిన్న పడిన యన్నాను ఇశ్రాయేలు భుజించలేరు, అది వారిని చంపుతుంది. అది మురిగిపోయియున్నది. అది కళ్ళిపోయియున్నది (నిర్గ. 16వ అధ్యా). అది వారికి మంచిది కాదు. వారు దానిమీద చనిపోతారు. నిన్న వారిని బ్రతికించిన మన్నా, ఈరోజు వారిని చంపివేస్తుంది. దానిలో పురుగులున్నవని బైబిలు చెప్పినది. క్రుళ్ళిపోయినది. ''మన్నా... ప్రతిరోజు వారు క్రొత్తమన్నాను పొందవలసియున్నది. ఆమెన్. అది ఏమిటి? లూథరు కాలములోని మన్నాను, వెస్లీ కాలములోని మన్నా మీద జీవించిన ప్రజలు, మురిగిపోయిన ఆహారమును తిన్నారు, అది నిన్ను ఆత్మీయముగా చంపుచున్నది. చూశారా? నీ ఆచారములలో అది నిన్ను చంపుతుంది.

నిన్నటి దినమున లూథరు యొక్క మాన్నా, మెథడిస్టులకు పనిచేయదు. మెథడిస్టుటమన్నా పెంతికొస్తువారికి పనిచేయదు. పెంతికొస్తుమన్నా ఈదినము వారికి పనిచేయదు. నా భావము గమనించారా? అది ప్రతిరోజు తాజాగా కురియుచున్నది, కాబట్టి అది అలాగే సంఘయుగములలో జరిగినది. లూథరు మన్నా ఏమనగా నీతీకరణము వర్తమానము, వెస్లీ వర్తమానము శుద్ధీకరణము యొక్క ప్రత్యక్షత, పెంతికొస్తు

వర్తమానమేమనగా వరముల పునరుద్ధరణ. కానీ ఈదినము చివరి దినము, తలరాయిని చేయుచున్నది, వధువు వృక్షము. అది అన్నిటికి వ్యతిరేఖముగాయున్నది.

అయినను పరిపక్వతకొరకు అది అదే వెలుగైయున్నది. ఈదినమున ప్రకాశించిన బిసూర్యుడే, జూలైలో పంటకాలములో, ధాన్యమును పరిపక్వము చేయు (ముగ్గచేయటు) చున్నాడు. నాభావము చూశారా? కాని ఈ దినము వెలుగు, జూలైలో యున్న వెలుగుకు ఏమంచి చేయదు. అది బలమైన వెలుగు, గోధుమ ఎక్కువ వృద్ధిచెందియున్నది. ఆబలమైన వెలుగును అది తీసుకొనుటకు సిద్ధముగాయున్నది. ఆమెన్. నిశ్చయముగా అది చేయును. ఇప్పుడు అది దానిని తీసుకొనలేదు. అప్పుడు అది తీసుకొనును. అప్పుడు అది ఋతువై యుండలేదు. ఇప్పుడు అది ఋతువైయున్నది. ఇది సాయంకాలమైయున్నది.

సంఘయుగములు ఎలా రాలిపోయినవో చూడండి... ప్రారంభ యుగములో మొదటిగా జైలు, తరువాత వరుసలో ఐరేనియస్ వచ్చాడు, ఇంకా ముందుకు, ఫ్రాన్సు మీదికి, అక్కడి జర్మనీలోనికి, ఇంగ్లాండ్లోనికి, ఎడతెగకుండా వెలుగు పశ్చిమానికి వెళు ్ళచున్నది. మరియు ఇప్పుడు ఇక ముందుకు వెళ్ళ (సూర్యుడు) లేము. ఇది చివరి యుగము.

గమనిచండి, అది (వెలుగు) ముందుకు వెళుతూ బలముగా ఇంకా బలముగా ఎదిగియున్నది. అలాగునే ఆచిన్న అల్ప సంఖ్యా సంఘము, నీతీకరణములోనికి ఎదిగియున్నది. దానిలోనుండి శుద్ధీకరణములోనికి ఎదిగియున్నది, దానిలోనుండి పరిశుద్ధాత్మ బాప్తిశ్మము లోనికి ఎదిగియున్నది. మరియు ఇప్పుడు అది తలరాయి యొద్దకు వచ్చుచున్నది. అది దానికై అది పైకి రూపుదిద్దుకొనుచున్నది. చూశారా? చూశారా, మనము ఇప్పుడు పశ్చిమాన యున్నాము. దానికి భిన్నముగా అది యుండరాదు.

ఇప్పుడు అవి చనిపోయిన నిన్నటికార్యములు, అవి అదేయైయున్నవి, అవి లూథర్ యొక్క వర్తమానము, వెస్లీయొక్క వర్తమానము, పెంతికొస్తు యొక్క వర్తమానము, అది దేవుని యొక్క పరిశుద్ధాత్మ పనిగుండా వెళ్ళగలిగితే మరియు వాక్యము ద్వారా ఋజువు చేయబడితే, అది యేసుక్రీస్తు యొక్క (రాజు యొక్క) ప్రతిబింబమును ముందుకు తెచ్చును. ఆమెన్. కాని నీవు దానిని అలాగే క్రింద పడవేసినట్లైతే అది మురికి గుడ్డలుగా వుంటుంది. చూశారా? అది మరొక దానిలోనికి మలచబడవలసియున్నది.

లూథరు వర్తమానము వెస్లీ వర్తమానములోనికి మలబడవలసియున్నది, మరియు వెస్లీ వర్తమానము పెంతికొస్తులోనికి మలచబడివలసియున్నది, మరియు పెంతికొస్తు వర్తమానము క్రీస్తులోనికి మలచబడవలసియున్నది. అది ఒక పనిగుండా వెళ్ళవలసియున్నది. ఆరీతిగానే సువార్త ఒక పనిగండా వెళ్ళియున్నది. అది ఒక పనిగుండా వెళ్ళుచున్నది. లూథరు యుగమైన నీతీకరణము, మనము దానిని నమ్మెదము, వెస్లీ యుగము యొక్క శుద్ధీకరణము, మనము దానిని నమ్మెదము. పెంతికొస్తు వర్తమానమైన

వరలముల పునరుద్ధరణ, దానిని మనము నమ్మెదము. నిశ్చయముగా, కాని దాని మొత్తమును కలిపి మలిచినపుడు, నీవు దేనితో బయటకు వస్తావు? యేసు (అది నిజము). నిన్న, నేడు, మరియు నిరంతరము ఏకరీతిగా యున్నవాడు. నీవు యేసుతో బయటకు వస్తావు.

ఒక కుమ్మరివాడు తన కొలిమిలో ఒక గంటను తయారుచేస్తున్నపడు, ఒక రకమైన శబ్దము అతనికి కావాలి, అతడు అచ్చును సిద్దపరచి దానిలోనికి, కావలసినంత ఇనుమును, కావలసినంత ఇత్తడిని, కావలసినంత దుక్క ఇనుమును, కావలసినంత రాగిని దానిలోనికి పోయవలసియున్నది. ఎందుచేత? అతనికి ఖచ్చితముగా తెలుసు, ఏలోహము ఎంత వేస్తే సరైన శబ్దము వస్తుందో అతనికి తెలుసు. మరియు దానినే యేసు తన వధువుకు చేసియున్నాడు. కావలసిన లూరు, కావలసినంత మెథడిస్టును, కావలసినంత పెస్టిటేరియను, కావలసినంత పెంతికొస్తును వేసియున్నాడు. అయితే ఆయన దేనితో ఇప్పుడు బయటకు వచ్చాడు? తన సొంత ప్రతిబింబము వచ్చినది. ఎందుచేత? అది కేవలము పిరమిడ్ వర్తమానమువలె యున్నది. మీరు చూశారా, అది తిన్నగా పైకి కట్టకట్టుకొంటూ, అల్పసంఖ్యతో తలరాయికొరకు వచ్చుచున్నది. ఇప్పుడు భూమిమీద యేసుక్రీస్తు యొక్క పరిచర్య, ఆయన ఇది వరకు కలిగియున్న అదే పరిచర్యగా ఉంటుంది. లేనియెడల ఆయన యొద్దకు రాలేదు. అది పాములకు తలవలెయున్నది. పాదములు తలకాదు, కాని తల పాదములను మోస్తుంది. పాదములను చేస్తుంది. పాదములు ఎటువెళ్ళాలో చెపుతుంది. మీకు అర్థమైందా? ఇది ఈ ఘడియ వెలుగు, అందముగా ఉన్నది. అవునండి. నిన్నటి మురికి బట్టలు, నీవు ఆరీతిగానే యున్నటైతే, అది ఎల్లప్పుడు మురికి బట్టలుగానే అవుతుంది. అది బట్టవలె దాని పనిని అది నిర్వర్తించినది, కాని ఇప్పుడైతే అది పేపరుగా మారినది. నీతీకరణము లూథరు యొక్క నీతీకరణము, క్రింద దాని సమయమును నిర్వర్తించినది, తరువాత వెస్లీ ద్వారా అది అది శు ద్దీకరణముగా మారవలసియుండెను. అది పరిశుద్ధాత్మ బాప్తిస్మగా వచ్చువరకు శుద్ధీకరణముగా మారవలసియుండెను. అది పరిశుద్ధాత్మ సంఘముతో ఏకమవ్వ వరకు (అనగా అక్కడ ఒకే "దేవుడున్నాడు) పరిశుద్ధాత్మ బాప్తిస్మము దాని పనిని నిర్వర్తించినది. లేక సంఘము క్రీస్తులోనికి, అది యేసు క్రీస్తును భూమి మీద ప్రతిభింభిచినది. ఆయన బైబిలులో వాగ్దానము చేసినది. అదే. దానిన నీవు నమ్మకపోవచ్చును. నీవు నమ్మునట్లు నేను చేయలేను. వాక్యము బోధించుట వరకే నా భాద్యత. చూశారా? అది నిజము.

మరియు దయ్యము వాటిలో దేనినైనను అనుకరణ చేయగలదు. అయితే వాడు. పరిశుద్ధాత్మ కాలేదు. చూశారా? ఈ వరములను వాడు అనుకరించగలదు, కాని వాడు పరిశుద్ధాత్మ కాలేదు. మరియు రక్తము అన్వయించబడినదని చెప్పుటకు, పరిశుద్ధాత్మ గురుతుగా ఇవ్వబడినది. కారణము విమోచనా గ్రంథము నుండి మార్గమంతటిలో రక్తము దానిని వెంబడించును. దానిని చూశారా? ఆయన రావటములోని ఉద్దేశ్యము అదియే. ప్రతియుగములో "ఆయన అనుసరించినది అదియే. అది ముందుకు తేబడినదని

చూపుటకు, ప్రతి యుగములో ఆయన దానిని వెంబడించాడు. మరియు మనము లేకుండా వారు పరిపూర్ణులు కాలేరు. (హెబ్రీ 11:39 - 40), ఇప్పుడు పూర్తి పరిశుద్ధాత్మ దేవునిని శరీరధారిగా చేయుచు సంఘమును దర్శించుచున్నది, అది ఒక మాదిరిగా, సొదొమ కాల్చివేయబడుటకు ముందు జరిగినట్లుగా యున్నది (లూకా 17:26-36).

యుగములన్నింటిగుండా, సంఘ యుగములలో, అన్ని యుగములగుండా ఆయన ఈకార్యములను చేసియుండలేదు. ఇప్పుడు ఆయన ఈ కార్యములును చేయుచున్నాడు. తిరిగి వాక్యములోనికి, ఏలయనగా వర్తమానములు, మరియు వర్తమానములు మరియు వర్తమానములు, పూర్తి వాక్యముతో చుట్టివేయబవలెను.

ఇప్పుడు గమనించండి, మొదటిసారివలె ఆయన మొదటి సంఘ కాలమును ప్రారంభించినపుడు, రోమా గొంగళిపురుగు దానిని తినివేసినది (పసర పురుగు ఇంకా అనేకము), యోవేలు 1:2-4), ఆయన విశ్వాసము ద్వారా నీతీకరణమును ప్రారంభించియున్నాడు. యోహాను సువార్త 17వ అధ్యాయములో 17వ వచనము, యేసు అన్నాడు. “నీ సత్యము ద్వారా వారిని శుద్ధిచేయుము, నీవాక్యమే సత్యము”. రెండవ పని శు ద్దీకరణము (సంఘమునకు). నీతీకరణము తరువాత శుద్దీకరణము. వారు శుద్దీకరించబడిన తరువాత, వారు పై నుండి శక్తిని పొందువరకు, వారిని యెరుషలేములో కనిపెట్టమని చెప్పెను. అక్కడ ఆయన ఆచెట్టుకు జన్మనిచ్చియున్నాడు. పరిశుద్ధాత్మ, పెంతికొస్తు నీతీకరణము, శుద్ధీకరణము, మరియు పరిశుద్ధాత్మ బాప్తిస్మము, మరియు తరువాత క్రీస్తు జీవించుటకు దానిలోకి వచ్చి ఫలములను ఫలించును. ఆమెన్. అది నిజమేనా?.

అందుకొరకే సాయంకాలపు వెలుగు వచ్చియున్నది? ఎందుకొరకు సాయంకాలపు వెలుగు వచ్చినది? పునరుద్ధరించుటకు (యోవేలు 2:23-27). అయ్యో మీకు అర్ధమైనదా? ఉదయకాలపు వెలుగు ఎందుకొరకో, ‘సాయంకాలపు వెలుగు కూడా అందుకొరకే, రోమ్ ద్వారా చీకటియుగముల గుండా నరికివేయబడిన దానిని పునరుద్దరించుటకు, సాయంకాలపు వెలుగును ప్రకాశింపచేయుట ద్వారా దేవుడు దానిని పునరుద్ధరించుచున్నాడు. ఏమిటి? పూర్తి వాక్యమును తిరిగి పునరుద్ధరించుట, తన సంఘములో క్రీస్తు యొక్క పూర్తి ప్రత్యక్షత. ఆయన చేసిన ప్రతిదీ, ఖచ్చితముగా ఆయన చేసిన రీతిగానే, మరలా సాయంకాలపు వెలుగులో జరుగును. నాభావము గ్రహించారా? ఓ, అది అద్భుతముగా లేదా? దానిని చూచుటకు మనము ఇక్కడే జీవించుచున్నామని ఎరిగియుండుట అద్భుతము కాదా,

మీకు అది అర్ధమైనదా? ఆమెన్. కారణము దేవుడు చెప్పాను, “నేను పునరుద్ధరిస్తాను”. ఆయన దానిని ఎలా పునరుద్ధరించబోవుచున్నారు. నాలుగు మరణ వర్తమానికులు దానిని చంపిరి. (యోవేలు 1:3-4). తరువాత నాలుగు జీవపు వర్తమానికులు దానిని పునరుద్ధరిస్తారు. మొదటిది ఏమిటి? మార్టిన్ లూథర్ నీతీకరణము,

రెండవది ఏమిటి? జాన్ వెస్ట్ శుద్ధీకరణము, మూడవదేమిటి? పెంతికొస్తు- వరముల యొక్క పునరుద్ధరణ, పరిశుద్ధాత్మ, పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము. నాల్గవదేమిటి? వాక్యము ఏమిటి? వాక్యము.

గమనించండి? నీతీకరణము గుజ్జును తెచ్చినది. శుద్ధీకరణము బెరడును తెచ్చినది. పరిశుద్ధత సిద్ధాంతము. ఆకును ఏది తెచ్చినది? పెంతికొస్తువారు ఏమిటిది? పెంతికొస్తువారు, ఆకులు, చప్పట్లు కొట్టుట, ఆనందము, సంతోషించుట, పెంతికొస్తు ఏమిటి? నాల్గవది స్వయముగా వాక్యమే. వాక్యము శరీర ధారికావటము, పునరుద్ధానపు గురుతు యొక్క ఋజువుగా ఫలములు, అది క్రీస్తే చివరగా నీతీకరణము తరువాత నాటబడినాడు. శుద్ధీకరణము తరువాత నాటబడినాడు. పరిశుద్ధాత్మ బాప్తిస్మము తరువాత నాటబడినాడు. సంస్థలు చనిపోయినవి. పిరమిడ్ యొక్క కప్పువలె స్వయముగా మరలా కేంద్రమైనాడు.

మొదటి వరుస, నీతీకరణము, శుద్ధీకరణము, పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము. తరువాత కప్పు వచ్చుచున్నది. ఏమిటది? ఆపరిశుద్ధాత్మ గుంపు చెక్కబడినది, ఆయన వెళ్ళిపోయినపుడు ఆయన కలిగియున్న అదే సేవతో అది ఫిట్ అవుతుంది, ఆయన తిరిగి వచ్చి, ఎత్తబడుటలో అది సమస్తమును పట్టుకున్నప్పుడు, వారు అక్కడ నీతీకరణము పొంది, శుద్ధీకరణము పొంది, పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందియున్నారు. పిరమిడ్ మరలా నిలబడుతుంది. దేవుని ఇల్లు జీవిస్తుంది. జీవ వృక్షము మరలా ఎదుగుతుంది. మరలా ఎదుగుతుంది.

ఇప్పుడు మన జయోత్సాహమైన తలరాయి పరిశుద్ధాత్మ బాప్తిస్మముతో వచ్చును. గలతీ 4:4-7, "కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను", క్రీస్తు వచ్చి, సిలువ మీద చనిపోయి, విమోచనను పూర్తిగావించెను (దానిని కొనుట ద్వారా లేక వెల చెల్లించుట ద్వారా అసలైన హక్కుదారునకు దానిని తిరిగి పునరుద్ధరించెను) అందుచేత మనలను కుమారుల స్థానములో ఉంచియున్నాడు. ఆయన మలను కుమారులుగా చేయలేదు, కారణము మనముందే కుమారులమైయున్నాము. అయితే ఆకుమారుల స్థానములో ఆయన మనలను ఉంచియున్నాడు. కారణము మనము లోకములో యున్నంత వరకు, శరీరరములో యుండగా, మనము కుమారులుగా గుర్తించబడలేము. మనయు దయ్యముద్వారా చెరలోయుండబడినాము. కానీ మనము కుమారులమైయున్నాము. ఏమైనప్పటికీ దీనిని వినండి? మరియు మీరు కుమారులైయున్నందున దేవుడు తన కుమారుని ఆత్మను మలోనికి పంపియున్నాడు, దానినిబట్టి మీరు అబ్బా, తండ్రీ, అని మొర్ర పెట్టుచున్నారు. పెంతికొస్తునొద్ద ఎవరిమీద ఆత్మ క్రుమ్మరించబడినది? కుమారులు, కొరింతునొద్ధ? కుమారులమీద, వారు వాక్యమును వినియుండగా,

మనము చివరి దినములలో యున్నాము. మన అందరికీ అది తెలుసు. మనము ప్రభువు రాక కొరకు సిద్ధముగా యున్నాము. నీవు చేయవలసిన పని ఏదనగా, పాపమంత నుండి నిన్ను నీవు వేరు చేసుకొనుటయే. లోకమునకు సంబంధించిన దేనినైనా నుండి

నిన్ను నీవు వేరుచేసుకొనుము. లోకమును కాని లోకములో యున్న వాటిని కాని ప్రేమించవద్దు (1 యోహాను 2:15-16). ఏమనిషినీ, తన సిద్ధాంతము ద్వారా నిన్ను మోసర్చనీయవద్దు. దేవుని వాగ్ధానముపై, దేవుని వాక్యముపై తిన్నగా నీవు నిలబడుము. ఆవాక్యము, ఈ దినమునకు, అది వాక్యమైయున్నట్లైతే, దేవుడు దానిని సత్యమని ఋజువు చేయును. ఆయన దానిని ఋజువు చేయని యెడల, ఈదినమునకు అది వాక్యము కాదు. పెంతెకొస్తు నొద్ద కుమ్మరించబడిన వాక్యము, ఈదినమునకు పనికిరాదు.

లేదండి అది పెంతెకొస్తు కాలమునకు, ఇది వధువుకైనది. వధువు ఇంటికి వెళ్ళి పోవుటయైయున్నది. మనకు ఏదో వేరైనది యున్నది. మరలా పెంతికొస్తువారు దానికి ప్రాతినిధ్యము వహించుచున్నారు. మనము వధువు యుగములో యున్నాము. నోవహు కాలములోని వాక్యము, మోషే కాలమునకు పనిచేయదు. మోషే యొక్క ధర్మ శాస్త్రము, పౌలు కాలమునకు పనిచేయదు, “మీరు దానికి చనిపోయి యున్నారని” అతడు వారికి చెప్పుటకు ప్రయత్నించాడు. మీరు దానిని కలిగియుండలేరు.

సంఘమా, నేను దేశమంతటా నేను ఎవరికొరకు మాట్లాడుచున్నాను, మీరు సంఘశాలు బినుండి మరియు ప్రతి విధమైన లోకసంబంధమైన మురికి నుండి మిమ్ములను మీరు వేరు ఎ చేసికొన్నట్లైతే, మానవ హద్దుబాట్లలో మరియు మానవ కల్పితమైన ఆచారములలో, అవన్నియు మిమ్ములను ఉంచినట్లైతే, మిమ్ములను మీరు వేరుచేసికొండి, పైకి చూడండి, సిద్ధపడండి, ఈ దినములలో ఒక దినమున అగ్ని పడబోవుచున్నది. ఇదిగో ఒక చూపులో, ఆయన వచ్చుచున్నాడు. ఆయనను రానిమ్ము. ఆయన వచ్చినపుడు నీవు సిద్దముగా వుంటావా? ఆయన వచ్చినపుడు, ఆయనతో వెళ్ళిపోవటానికి నీవు సిద్ధపడతావా? సహజాతీతమైన వధువు, రహశ్యముగా కొనిపోబడుట (ఎత్తబడుట).. ఆమె మర్త్యత నుండి అమర్త్యతలోనికి మారును. ఒక్క రెప్పపాటులో, ఒక్క క్షణములో ఆమె మార్పు చెందును. సజీవులమై నిలిచియుండు మనము వారితోకూడా ఏకముగా (1 థెస్స 4:13-17, 1 కొరింథీ 15:51-55).

ప్రతిసారి దేవుడు, ఏరీతిగా తన్ను తాను ఋజువు చేసుకొనుచున్నాడో చూడండి, అంతకుమునుపు ఎన్నడూ కాదు, కాని నాల్గురోడ్లు కలిసేచోట, తిన్నగా నాల్గురోడ్లు కలిసేచోటే, జంక్షన్లు దగ్గర, కాలము మరియు యుగము మారుచున్నది.

పాతలోకమును గమనించండి (జల ప్రళయమునకు ముందున్న), ఇప్పుడు లోకమును, మరియు రాబోవుచున్న లోకమును గమనించండి. ఇప్పుడు, మొదటి దశ, ఆయన మనకు తెచ్చును... చూశారా? ఆయన యొక్క విమోచనా ప్రణాళిక, ప్రతి దాని ద్వారా ఖచ్చితముగా అలాగేయున్నది. ఆయన అదే పద్ధతిని వాడెను. ఆయన ఎన్నడూ మారదు. ఎ మలాకీ 3 ఆయన అన్నాడు, “యెహోవానైన నేను మార్పులేని వాడను”,

ఆయన చేసిన విధానము, అందుచేత, ఆయన మొదటి మనిషిని ఎప్పుడైనా నిష్కపటమైన రక్తము ద్వారా విమోచించియుంటే, ఆయన తరువాత వ్యక్తిని కూడా ఆరీతిగానే రక్షించాలి. మరియు ఒక్కరిని ఆ రీతిగానే రక్షించాలి, యేసు కాలములో, అపొస్తలుల కాలములో, ప్రవక్తల కాలములో, ఆయన ఎన్నడైనా తన జీవిత యాత్రో ఒక వ్యక్తిని స్వస్థపరిచియుంటే, అవే పరిస్థితులు కూడుకొన్నపుడు, ఆయన మరలా దానిని చేయవలెను. (స్వస్థపర్చవలెను). అది నిజము. ఆయన మారదు. మనిషి మారును. సమయము మారును, యుగము మారును, దైవ విధానములు మారును, కాని దేవుడు ఎల్లప్పుడు మారనివాడుగా వుండును. ఎంత పరిపూర్ణమైనది.

**=వటవతీవఅఎవం:**

1. దేవుని రూపాంతరపరచు శక్తి. పేరా. 113
2. దేవునికి సాతానుకు మధ్య యుద్ధం. జు 41
3. అంత్యకాలం సువార్త. పేరా. 96-97
4. సాయంకాల వర్తమానము. పేరా. 111-117, 332.
5. క్రీస్తులో స్థానము. పేరా. 111-117, 332.
6. సమస్త యుగాలలో గుర్తించబడిన క్రీస్తు (64-0409) పేరా 12-13
7. ఎత్తబడుట పేరా 18
8. వెలుగును ప్రసరింపచేయు ఒక మనిషి అక్కడ ఉన్నాడు. పేరా 159-162-168-170, 180-187
9. నిరాశ. పేరా 21-22
10. వధువు వృక్షము యొక్క పునరుద్ధరణ. పేరా 74-75
11. క్రీస్తు వధువు యొక్క అదృశ్య విక్యత 46
12. స్వర్ణ సంఘు కాలము. స?కాల గ్రంధ. పేజి 153
13. హెబ్రీ 4వ అ?ము. పేజి 105,137
14. కాలము యొక్క కూడలి (56-0115) పేరా %జు 35
15. భవిష్యత్ గృహము. పేజి 14.